ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి

రాష్ట్ర హస్తకళల చైర్మన్ సత్యనారాయణ

క్లస్టర్‌ను ప్రారంభిస్తున్న సత్యనారాయణ

జనగామ రూరల్, సెప్టెంబర్ 21 : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ముందుకెళ్లాలని రాష్ట్ర హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ అన్నారు. శనివారం మండలంలోని పెంబర్తిలో కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన మెటల్ వేర్ క్లస్టర్‌ను ఆయన ప్రారంభించారు. సత్యనారాయణ మాట్లాడుతూ పూర్వకాలం నుంచి చేతి వృత్తులపై ఆధారపడుతూ అద్భుతమైన కళాకృతులను తయారు చేస్తున్న కళాకారులకు శ్రమ తక్కువ ఉండేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేసి నూతన యంత్రాలను అందిస్తున్నామన్నారు. దీంతో వృత్తిదారుల కుటుంబాలకు చేయూత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ అధికారి చంద్రశేఖర్, డైరెక్టర్ జనరల్ హైదరాబాద్ గ్లోరీ స్వరూప, స్ఫూర్తి నోడల్ అధికారి సూర్యప్రకాశ్, కో–ఆపరేటివ్ సొసైటీ ఇన్‌చార్జి శంకర్‌నాయక్, హస్త కళాకారులు పాల్గొన్నారు.

27న భవన నిర్మాణ కార్మికుల జిల్లా మహాసభలు

రఘునాథపల్లి, సెప్టెంబర్ 21: జిల్లా కేంద్రంలో ఈనెల 27న నిర్వహించనున్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాసమల్ల కొమురయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించ తలపెట్టిన మహాసభకు కార్మికులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొట్టె ప్రేమ్‌కుమార్, నాయకులు కొమ్మగల్ల కృష్ణ, తూడి అంజయ్య, బొమ్మర్ల యాకయ్య, పోకల శ్రీనివాస్, కాగితాల రాములు, తూడి సన్ని, బన్ని, లక్ష్మణ్ పాల్గొన్నారు.

హుండీల్లోని కానుకలను లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

సిద్ధేశ్వరుడి హుండీ ఆదాయం రూ.4.32 లక్షలు

బచ్చన్నపేట, సెప్టెంబర్ 21 : మండలంలోని కొడవటూరు సిద్ధేశ్వరస్వామి ఆలయ హుండీల లెక్కింపు శనివారం జరిగింది. ఆలయ ఈవో చిందం వంశీ నేతృత్వంలో సిబ్బంది హుండీల్లోని కానుకలను లెక్కించగా రూ. 4,32,198 ఆదాయం సమకూరింది. పర్యవేక్షణాధికారిగా వెంకటలక్ష్మి వ్యవహరించగా, ఆలయ ప్రధాన పూజారి ఓంనమఃశివాయ, అర్చకులు సదాశివుడు, మహాశివుడు, సంగమశ్వర్, సిబ్బంది లక్ష్మీకాంత్‌రెడ్డి, భానుప్రకాశ్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రేపు తహసిల్ ఆఫీస్‌లో 'ప్రజావాణి'

రఘునాథపల్లి, సెప్టెంబర్ 21: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఈనెల 23న ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ మోహిన్సా తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా ఆదేశాల మేరకు ప్రజావాణి నిర్వహిస్తున్నామని వివరించారు. రైతులకు సంబంధించిన భూసమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ We are Hiring PHARMACIST (B.Pharmacy/M.Pharmacy). Fresher/Experienced, PCI Certificate Must.Receptionist with 1Year experience(Min)Anaesthesia Technician with 2 Year experience(Min) Send your Resume to koorapatiads@gmail.com for more information Cont: 7337222096.
NTW-000

★Doctor/Gynaecologist (DGO/MS), X-Ray Technician, Lab Technicians, PRO's, Staff Nurses, Receptionist to work in Multispeciality Hospital in Madikonda, Hanamkonda. Cell: 9951020366
NTW-314815

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331774

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

BUSINESS OFFER



★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

జనగామ, పాలకుర్తిలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కొండా లక్ష్మణ్ బాపూజీని స్ఫూర్తిగా తీసుకోవాలి

వర్ధంతి సభల్లో వక్తల నివాళి

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 21 : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. జనగామ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పద్మశాలి అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (పోపా) ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించాలన్నారు. నేటి తరం యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ పేరిట యూనివర్సిటీ ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. చేనేత కార్మికులకు చేయూత పథకాన్ని పునఃప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోపా అధ్యక్షుడు దొర్నాల వెంకటేశ్వర్లు, పద్మశాలి కల్యాణ మండపం నిర్మాణ కమిటీ చైర్మన్ కేఎల్ఎన్ స్వామి, అధికార ప్రతినిధి పిట్టల సతీశ్, యేల జనార్దన్, మాదాసు ఎల్లయ్య, నల్ల ఆంజనేయులు, బాల్‌నర్సయ్య, రాందయాకర్, సురేందర్, శ్రీహరి, జనార్ధన్, కృష్ణ, కాముని రాము, సత్తయ్య, సురేశ్, యుగేందర్, నర్సింహరావు, రాములు, అజయ్, మధు, కృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : ప్రజల కోసం తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు కొండాలక్ష్మణ్‌బాపూజీ అని కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ అధ్యక్షుడు మేడారపు సుధాకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి నివాళులర్పించారు. సుధాకర్ మాట్లాడుతూ తొలి, మలిదశ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర పోరాటం మరువలేనిదన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా బాపూజీ నిర్వహించిన పోరాటాలను ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు చేనేత సహకార సంఘం చైర్మన్ రచ్చ కృష్ణమూర్తి, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు మాచర్ల సారయ్య, ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమేశ్, కాటబత్తిని రమేశ్, బిర్రు సోమేశ్వర్, బైరు భార్గవ్, వాసుదేవ్,పాల్గొన్నారు.

ఎల్లమ్మగడ్డ తండా ఓట్లు బమ్మెరలో ఉంచాలి

పాలకుర్తి,సెప్టెంబర్21: మండలంలోని బమ్మెర శివారు ఎల్లమ్మగడ్డ తండాను ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని శనివారం స్థానికులు తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లమ్మగడ్డ తండా, బాబునగర్ తండా కలిసి ఉన్నాయన్నారు. ఈ తండాకు సంబంధించిన ఓట్లు బమ్మెర గ్రామ పంచాయతీ పరిధిలోకి వస్తాయన్నారు. ఎల్లమ్మగడ్డ తండాను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలన్నారు. లేకుంటే తండాలోని ఓటర్లను బమ్మెర గ్రామపంచాయతీ పరిధిలోనే ఉంచాలని వారు విజ్ఞప్తి చేశారు. చలపతి, కిషన్, నరేశ్, రమేశ్, రాములు పాల్గొన్నారు.

సర్వే శాఖ అధికారులు పనితీరు మెరుగుపర్చుకోవాలి

కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా


సమావేశంలో మాట్లాడుతున్న షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 21 : 'భూ సర్వే' శాఖ అధికారులు తమ పనితీరును మరింత మెరుగుపర్చుకోవాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సర్వేశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. షేక్‌రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 486 దరఖాస్తులకు సంబంధించిన భూ సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వచ్చే నెల 21వ తేదీలోపు సర్వే పూర్తి చేసి గూగుల్ షీట్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. దీనికోసం రోజువారీ లక్ష్యాలను రూపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. కోర్టు కేసుల వరకు వెళ్లకుండా భూసర్వేను పారదర్శకంగా చేపట్టాలని తెలిపారు. సర్వే చేసిన భూమి నివేదికను గడువులోగా సమర్పించాలన్నారు. టీఎం 33లో ప్రభుత్వ స్థలాలు, కాల్వలు, వక్ఫ్‌బోర్డు, ఆబాది కాకుండా ఎఫ్‌టీఎల్ పరిధిలోని చెరువులు, కుంటలు సర్వేచేసి నివేదిక అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు మన్యం కొండ, ఉప సర్వే అధికారులు పాల్గొన్నారు.

బ్యాంకు రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

సెంట్రల్ బ్యాంకు రీజినల్ మేనేజర్ కృష్ణమోహన్


సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణమోహన్

రఘునాథపల్లి, సెప్టెంబర్ 21: మహిళా సంఘాల సభ్యులు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి ఆర్థికంగా ఎదగాలని సెంట్రల్ బ్యాంకు రీజినల్ మేనేజర్ కృష్ణమోహన్ అన్నారు. మండలంలోని కోమల్ల రైతువేదికలో శనివారం మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించారు. కృష్ణమోహన్ మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు ప్రతి నెలా సమావేశాలు నిర్వహించి ఆర్థిక లావాదేవీలపై సమీక్షించాలని కోరారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే రూ. 20 లక్షల వరకు రుణం పొందవచ్చన్నారు. ఆర్థికాభివృద్ధి కోసం గేదెలు, ఆవులు, నాటుకోళ్ల పెంపకానికి రుణాలు ఇస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ ధారసింగ్‌నాయక్, ఎల్‌డీఎం శ్రీధర్, మేనేజర్ ప్రవీణ్‌కుమార్, ఐకేపీ ఏపీఎం సారయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ వేణు, సీసీలు సంపత్, రీనావతి, వీవో అధ్యక్షురాలు లలిత, మేకల వరలక్ష్మి, వీవోఏ విజయ, సుజాత, వసంత, రాజేశ్వరి, లావణ్య, జ్యోతి, భాగ్యలక్ష్మి, ఐలేశ్, శ్యామల, రజిత, సరిత పాల్గొన్నారు.

26న వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 21 : జనగామ పట్టణంలోని రజకవాడలో ఈ నెల 26న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలను ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఉల్లెంగుల రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో భూస్వాములను ఎదురించి పోరాడిన ధీశాలి ఐలమ్మ అన్నారు. పండుగ వాతావరణంలో జరిగే వేడుకలకు జిల్లాలోని రజకులు, కుల పెద్దలు హాజరుకావాలని ఆయన కోరారు.

మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

తరిగొప్పుల, సెప్టెంబర్ 21 : మండలంలోని అంకుషాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాదాస్ మల్లేశం అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి శనివారం మృతిడి కుటుంబన్ని పరామర్శించారు. మల్లేశం చిత్రాపటానికి పూలమాల వేసి నివాళుర్పించి, కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముద్దసాని వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నూకల కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ ముక్కెర బుచ్చిరాజ్ యాదవ్, పార్టీ గ్రామ అధ్యక్షుడు చెప్యాల రాజశేఖర్‌గౌడ్, మాదాసు భిక్షపతి, బోయిని మల్లేశ్, పైస ప్రేమ్ కుమార్,ముక్కెర తిరుపతి,ముక్కెర నరేందర్,పోగుల నరేశ్ పాల్గొన్నారు.

ఓటు హక్కు ప్రాధాన్యంపై విద్యార్థులకు అవగాహన

చాగల్ జడ్పీ హైస్కూల్‌లో మాక్ పోలింగ్

మాక్ పోలింగ్‌లో విద్యార్థులతో ఉపాధ్యాయులు

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 21 : ఎన్నికల నిర్వహణ, ఓటు హక్కు ప్రాధాన్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు శనివారం మండలంలోని చాగల్ జడ్పీ హైస్కూల్‌లో మాక్ పోలింగ్ నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం, మండల నోడల్ అధికారి కొమురయ్య వివరాలు వెల్లడించారు. నియోజకవర్గ స్థాయిలో జరిగే సాధారణ ఎన్నికల మాదిరిగా పాఠశాలలో పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అభ్యర్థుల తుది జాబితా విడుదల అనంతరం జరిగే ప్రక్రియను విద్యార్థులకు వివరించారు. బరిలో నిలిచిన అభ్యర్థులుగా ఈగ కీర్తిప్రియ, గాండ్ల శ్రీగణేశ్, సింగారపు చైతన్య, శెట్టి స్పందనకు గుర్తులు కేటాయించి మాక్ పోలింగ్ నిర్వహించారు. కుల, మతాలకు అతీతంగా, మంచి అభ్యర్థిని చూసి ఓటు వేయాలని, అప్పుడే తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఉపాధ్యాయులు వివరించారు. మండల నోడల్ అధికారి కొమురయ్య పర్యవేక్షణలో ఓరుగంటి పరమేశ్వరి, పీ రఘుపతి మాక్ పోలింగ్ నిర్వహించారు. రిటర్నింగ్ అధికారిగా తేజస్విని, ఎన్నికల అధికారిగా వీ శ్రీశాంత్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజిరెడ్డి, ప్రకాశం, పరమేశ్వరి, రఘుపతి, రంజిత్, విజయకుమారి, లలిత, శ్రీనివాస్, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బుగులు వేంకటేశ్వరుడి వార కల్యాణం


స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

చిల్పూరు, సెప్టెంబర్ 21 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వరస్వామి వారి కల్యాణం శనివారం ఆలయంలో ఘనంగా జరిగింది. అర్చకులు ఉత్సవమూర్తులను అలంకరించి వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణాన్ని కన్నులపండువగా కొనసాగించారు. హైదరాబాద్‌కు చెందిన దాతలు నాళం సుజాత–నాగర్జున, రాగమణి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జిఈవో మోహన్‌బాబు, ఆలయ శాశ్వతదాత, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మాజీ దేవస్థాన డైరెక్టర్ సంగోజు శంకరలక్ష్మీ–మోహన్‌చారి దంపతులు, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, సిబ్బంది కుర్రెంల మోహన్, వీరన్న, మహేశ్, విశాల్, అజయ్, కృష్ణ, లక్ష్మి పాల్గొన్నారు.

తాత్కాలిక ప్రాతిపదికన అధ్యాపకుల నియామకం

కొడకండ్ల, సెప్టెంబర్ 21 : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో తెలుగు, ఎకనమిక్స్, కామర్స్ సబ్జెక్టుల్లో ఒక్కో అధ్యాపకుడి పోస్టు ఖాళీ ఉందని ప్రిన్సిపాల్ భానుప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గంటల ప్రాతిపదికన బోధించేందుకు అభ్యర్థులను నియమిస్తామని ఆయన పేర్కొన్నారు. అర్హత కలిగిన వారు దరఖాస్తులను ఈ నెల 23వ తేదీ సాయంత్రం 4 గంటలలోగా ఇవ్వాలని కోరారు. గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యమిస్తామని భానుప్రసాద్ తెలిపారు. వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని ఆయన సూచించారు.

ప్రైవేట్‌కు దీటుగా అంగన్‌వాడీ కేంద్రాల్లో బోధన

ఐసీడీఎస్ సీడీపీవో రమాదేవి
చిన్నారులకు పోషణపై అవగాహన


నర్మెటలో అన్నప్రాసన చేస్తున్న ఐసీడీఎస్ అధికారులు

నవాబుపేటలో అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

నర్మెట, సెప్టెంబర్ 21: ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ ఎల్‌కేజీ, యూకేజీ విద్యా బోధన నిర్వహిస్తున్నట్లు ఐసీడీఎస్ సీడీపీవో రమాదేవి అన్నారు. పోషణ మహోత్సవంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. రక్తహీనత నివారణకు పాలు, పండ్లు తీసుకోవాలన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు, 6 నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన్న చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ స్టెల్లా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత, హెల్త్ సూపర్‌వైజర్ భాగ్య పాల్గొన్నారు.

చిన్నారులకు పోషకాహారం అందించాలి

లింగాలఘనపురం : చిన్నారులకు పోషకాహారం అందించి వారి ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పుష్ప, హంసమ్మ అన్నారు. పోషణమాసోత్సవాల్లో భాగంగా మండలంలోని నవాబుపేట అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అంగన్‌వాడీ కేంద్రాలు అందిస్తున్న పోషకాహారాన్ని వినియోగించుకోవాలని తల్లిదండ్రులను ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, ప్రభావతి, పాఠశాల ఉపాధ్యాయురాలు సరస్వతి పాల్గొన్నారు.

అప్పిడి సోమారెడ్డికి మాజీ మంత్రి ఎర్రబెల్లి నివాళి

నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల, సెప్టెంబర్ 21: మండలంలోని కామారెడ్డి గూడెనికి చెందిన అప్పిడి యాదవరెడ్డి తండ్రి సోమారెడ్డి(85) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సోమారెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం అప్పిడి యాదవరెడ్డితో పాటు తల్లి కమలమ్మ, తమ్ముళ్లు ఉపేందర్‌రెడ్డి, చంద్రారెడ్డిని ఆయన ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, తీగల దయాకర్, చింత రవి, బిళ్ల యాదవరెడ్డి, కట్ట యాదవరెడ్డి పాల్గొన్నారు

పాడి సమాఖ్య చైర్మన్‌ను కలిసిన పాడి రైతులు

అమిత్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న పాడి రైతులు

జనగామ, సెప్టెంబర్ 21 (నమస్తే తెలంగాణ) : పాల బిల్లుల చెల్లింపులో జాప్యాన్ని నివారించి పెండింగ్ నిధులు విడుదల చేయాలని కోరుతూ శనివారం హైదరాబాద్‌లో తెలంగాణ పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డిని జిల్లాలోని పాడి రైతుల పాలకవర్గం కలిసి వినతిపత్రం అందజేసింది. రెండు బిల్లులు వెంటనే చెల్లిస్తామని చైర్మన్ హామీ ఇచ్చారని పాల ఉత్పత్తిదారుల సంఘం జిల్లా చైర్మన్ కాసారపు ధర్మారెడ్డి తెలిపారు. మిగతా బిల్లులు విడుదల చేస్తామని కూడా చెప్పారని వివరించారు. ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షుడు దామెర నాగరాజు, ప్రధాన కార్యదర్శి కుర్రెముల శ్రీనివాస్, కోశాధికారి ఎడబోయిన రవీందర్‌రెడ్డి, పాలకవర్గ డైరెక్టర్లు జంగిటి ఆంజనేయులు, బోరెడ్డి మల్లారెడ్డి ఉన్నారు.

27, 28 తేదీల్లో వెల్దిలో మండల స్థాయి క్రీడలు

రఘునాథపల్లి, సెప్టెంబర్ 21: మండలంలోని వెల్ది మోడల్ స్కూల్‌లో ఈనెల 27, 28 తేదీల్లో మండల స్థాయి క్రీడలు నిర్వహిస్తున్నట్లు నోడల్ ఆఫీసర్ రఘునందన్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వ్యాయమ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు రఘునందన్‌రెడ్డి తెలిపారు. 14 నుంచి 17 ఏళ్లలోపు విద్యార్థులు క్రీడల్లో పాల్గొనేలా పీఈటీలు చర్యలు తీసుకోవాలని కోరారు. క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను మండల స్థాయికి ఎంపిక చేస్తామని తెలిపారు.

చీటకోడూరు కెనాల్‌కు గండితో వృథాగా సాగునీరు


మంగళిబండతండా వద్ద కెనాల్ తెగి వృథాగా పోతున్న సాగు నీరు

రఘునాథపల్లి, సెప్టెంబర్ 21: కెనాల్ తెగి సాగునీరు వృథాగా పోతున్న ఉదంతం మండలంలోని మంగళిబండతండా సమీపంలో నెలకొంది. వివరాల్లోకి వెళ్తే.. ఇటీవల కురిసిన వర్షాలతో అశ్వరావుపల్లి రిజర్వాయర్ నుంచి చీటకోడూరు రిజర్వాయర్‌కు వెళ్లే కాల్వకు భారీగా వరదలొచ్చాయి. దీంతో మంగళిబండ సమీపంలో వారం రోజుల క్రితం కాల్వకు గండి పడింది. దీంతో నీరంతా పంట పొలాల్లోకి వస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. రోజులు గడుస్తున్నా నీటిపారుదల శాఖ అధికారులు గండిని పూడ్చకపోవడంతో పంటల్లో ఇసుక మేటలు పడుతున్నాయని వారు ఆవేదన చెందారు. దీనిపై మాజీ సర్పంచ్ కొంకిస్ పద్మ–ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ అధికారులు పరిశీలించి కాల్వ గండిని పూడ్చాలని కోరారు.

రైతుల పంట రుణాలు మాఫీ చేయాలి

బచ్చన్నపేట, సెప్టెంబర్ 21 :ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం షరతులు లేకుండా రైతుల పంట రుణాలు మాఫీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని లింగంపల్లిలో శనివారం నిర్వహించిన పార్టీ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలవుతున్నా ప్రజాసమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. రైతులకు ఐదు నెలలుగా పాల బిల్లు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆయన విమర్శించారు. పేదలకు రేషన్‌కార్డులు అందించాలని, లింగంపల్లికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్, నాయకులు ఎల్లయ్య, బాల్‌నారాయణ, రాజవ్వ, నర్సింహులు, కనకయ్య, రమ, పోశయ్య, రాంచంద్రయ్య, బాలరాజు, రాములు పాల్గొన్నారు.

బూత్‌లెవల్ ఆఫీసర్లకు ఎన్నికల కిట్లు పంపిణీ

బీఎల్‌వోలకు కిట్లను పంపిణీ చేస్తున్న వెంకటేశ్వర్లు

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 21 : మండలంలోని బూత్‌లెవల్ ఆఫీసర్లకు కేంద్ర ఎన్నికల సంఘం పంపిన కిట్లను తహసీల్దార్ వెంకటేశ్వర్లు శనివారం పంపిణీ చేశా రు. ఎన్నికల కమి షన్ నిబం ధనలు అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ సంధ్యారాణి, ఆర్ఐ రవీందర్, బీఎల్‌వోల సూపర్‌వైజర్లు రవీందర్, సతీశ్, సత్యనారాయణ, దేవేందర్ పాల్గొన్నారు..


రిక్కీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

మృతుడి కుటుంబానికి తాటికొండ, అరూరి పరామర్శ

చిల్పూరు, సెప్టెంబర్ 21 : మండలంలోని చిన్నపెండ్యాలకు చెందిన మాజీ సర్పంచ్ ఇల్లందుల రాజేందర్ కుమారుడు ఇల్లందుల రిక్కీ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందా డు. ఈ నేపథ్యంలో శనివారం మృతుడి కుటుంబాన్ని స్టేషన్‌ఘన్‌పూర్, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, ఆరూరి రమేశ్, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రా ఘవరెడ్డి పరామర్శించారు. రిక్కీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచ్ మామిడాల లింగారెడ్డి, మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి సంపత్‌కుమార్, బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి జనగామ యాదగిరి, నాయకులు తాళ్లపల్లి జగన్నాథం, గజ్జెల దామోదర్, ఇల్లందుల సుదర్శన్,తాళ్లపల్లి కాంత్రి కుమార్, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కన్వీనర్లు మారపాక రవి, పసునూరి మహేందర్ రెడ్డి, కూడా మాజీ డైరెక్టర్ ఆకుల కుమార్, బీఆర్ఎస్ స్టేషన్ ఘనపూర్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, చిల్పూరు దేవస్థాన మాజీ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, నాయకులు రాజన్‌బాబు, చిట్యాల దయాకర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాలుడి మృతి


భరత్ (ఫైల్)

లింగాలఘనపురం, సెప్టెంబర్ 21 : రోడ్డుప్రమాదంలో గాయపడిన బాలుడు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండలంలోని నెల్లుట్లలో జరిగింది. స్థానిక ఎస్సై బండి శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 17న జనగామ–సూర్యాపేట హైవేపై నెల్లుట్ల వద్ద మోటె భరత్(11) సైకిల్‌పై రోడ్డు దాటుతుండగా వేగంగా వస్తున్న కారు ఢీకొంది. దీంతో భరత్ తలకు తీవ్రగాయాలవగా హైదరాబాద్‌లోని ప్రైవేటు దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం భరత్ మృతి చెందాడు. మృతుడి తండ్రి రవి కొన్నేళ్లక్రితం మృతి చెందగా, పోషణ బాధ్యతను తల్లి చూస్తున్నది. 6వ తరగతి చదువుతున్న భరత్ మృతితో స్థానికంగా విషాదం నెలకొంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.